క్లుప్తంగా

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కేసులు



మాట్లాడుతున్న ఎస్సై చంద్రశేఖర్

శంకరపట్నం: నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని కేశవపట్నం రైతువేదికలో శనివారం ఎరువులు, పురుగు మందులు విక్రయించే డీలర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. వానాకాలం సీజన్ ప్రారంభం నేపథ్యంలో విత్తనాలు అమ్మే షాపుల యజమానులు ఎరువుల ధరలను పట్టికలో రాయాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రశీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఏఈవోలు శైలజ, సునంద, రాజ్‌కుమార్, లక్ష్మిప్రసూన, అంజలి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉప్పులేటి రాజయ్య కుటుంబ సభ్యులను బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్, నాయకులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.ఆరువేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గడ్డం సుమిత్‌రెడ్డి, బద్దం అనంతరెడ్డి, జక్కనపల్లి నర్సయ్య, రాగటి వీరయ్య, బొజ్జ మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



ప్యాకెట్లు అందజేస్తున్న సర్పంచ్

గంగాధర: మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు శనివారం సర్పంచ్ మహ్మద్ నజీర్‌హుస్సేన్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఎండవేడిమి ఎక్కువగా ఉందని, కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బీఎస్పీలో పలువురి చేరిక



బీఎస్పీలో చేరిన యువకులు

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామంలో శనివారం పలువురు యువకులు బీఎస్పీ మండల అధ్యక్షుడు పొత్తూరి సురేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. యువకులకు బీఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రవీందర్, అధ్యక్షుడు నల్లాల రాజేందర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో పని చేయడానికి ముందుకు వచ్చారని, రాబోయే రోజుల్లో బీఎస్పీని అధికారంలోకి తీసుకురావడానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలందరూ ఐక్యంగా పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో కాంపెల్లి రాజు, నెల్లి మహేశ్, రేణికుంట రమేశ్, సిరిపురం శ్రీనివాస్, న్యాతరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో సుస్థిరపాలన'

గంగాధర: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే సుస్థిరపాలన సాధ్యమవుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రజా కార్యాలయంలో శనివారం పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కార్యకర్తల్లో నూతనోత్సాహం వచ్చిందని ఇదే ఉత్సాహంతో తెలంగాణలో అధికారంలోకి రావడం కాయమన్నారు. అధిష్టానం ఎల్‌డీఎంఆర్‌సీ కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, పార్టీ దళితుల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే రాష్ట్రంలో అధికారంలోకి రావడం అవసరమన్నారు. ఎల్‌డీఎంఆర్‌సీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ.. పదిరోజుల్లో బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ఖాళీగా ఉన్న కమిటీలను నియమించాలని, రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో నాయకులు గోగూరి మహిపాల్‌రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, పురమల్ల మనోహర్, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, చిలివేరి నారాయణ, వన్నెల రమణారెడ్డి, దుబ్బాసి బుచ్చయ్య, మహేశ్వర్‌రెడ్డి, పులి అంజనేయులుగౌడ్, కూస రవీందర్, రోమాల రమేశ్, లక్ష్మారెడ్డి, రామిడి రాజిరెడ్డి, చిప్ప చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్ టు అగ్రికల్చర్



జీవామృతంతో సాగు చేసిన వరిపంట



క్రిమిసంహారక మందులు వాడని అరటి, బొప్పాయి తోటలు

- సాంప్రదాయ పద్ధతిలో విభిన్న పంటల సాగు
- క్రిమిసంహారక మందులకు దూరం
- ప్రకృతి వ్యవసాయంపై మమకారం
- అధిక దిగుబడులు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రైతు

చొప్పదండి: వాహనాలకు స్పేర్ పార్ట్స్ అమ్మే ఆటోమొబైల్ దుకాణం నిర్వహిస్తున్న ఆ వ్యక్తి జీవితంలో స్థిరపడినా చేసే పని సంతృప్తిని ఇవ్వలేదు. ఎంతడబ్బు ఉన్నా ఆరోగ్యంగా లేకపోతే వృథానే, మన ముంగిట్లో ఉన్న ఆరోగ్యాన్ని క్రిమిసంహారక మందుల ద్వారా దూరం చేసుకుంటున్నామని గుర్తించాడు. ఆరోగ్యకర పంటలను ఉత్పత్తి చేయడానికి దృష్టి సారించాడు. ఇటీవలి కాలంలో పాలేకర్ విధానం విస్తృత ప్రచారం పొందిన నేపథ్యంలో ప్రత్యేక ఆసక్తి కనబరుస్తూ ఆరోగ్యానికి హాని కలిగించని పంటలు పండిస్తున్నాడు చొప్పదండికి చెందిన సోమ రాజేశ్వర్‌రెడ్డి. ఒకసారి రాజేశ్వర్‌రెడ్డి అనారోగ్యానికి గురికావడంతో కల్తీ లేని, హాని కలిగించని ఆహారం తీసుకోవాలని ఏకంగా వ్యవసాయం చేయడమే మొదలు పెట్టాడు. టీవీల ద్వారా ప్రకృతి వ్యవసాయానికి ఆకర్షితుడై విభిన్న పంటలను సాగు చేస్తుండటంతోపాటు ఆదాయం పొందుతున్నాడు.

ఎకరాకు రూ. 40 వేల ఆదాయం

ఐదేళ్లుగా రాజేశ్వర్‌రెడ్డి జీవామృతంతో వరిపంట పండిస్తున్నాడు. ఇందుకోసం వ్యవసాయ క్షేత్రంలో పశువుల పాక నిర్మించి దేశవాళీ ఆవును పెంచుతున్నాడు. ఆవు మూత్రం సేకరించి ఇతర పదార్థాలను కలిపి ఎరువులు తయారు చేస్తున్నాడు. ఈ యాసంగిలో రసాయనాలు లేకుండా ఎకరం వరి సాగుకు రూ. 20 వేల వరకు ఖర్చు చేయగా దిగుబడి 20 క్వింటాళ్లు వచ్చిందని, ఒక్కో క్వింటాల్‌కు రూ.3 వేల చొప్పున వడ్లను అమ్మి రూ. 40 వేల ఆదాయం పొందినట్లు వివరించాడు.

విభిన్న పంటలు

వరి సాగులో రసాయనాలు లేకుండా దిగుబడి సాధించడంతోపాటు విభిన్న పంటలపై దృష్టి సారించాడు. ప్రస్తుతం అరటి, బొప్పాయి పంటలను సాగు చేస్తుండగా ఇప్పుడు ఆ పంటలు చేతి



దేశవాళీ ఆవును పెంచుతున్న రైతు రాజేశ్వర్‌రెడ్డి

కందే దశలో ఉన్నాయి. ఆరోగ్యంగా ఉండేందుకు బలమైన పోషకాలు ఉండే పంటలను సాగు చేసేందుకు మొగ్గుచూపుతున్నాడు. కృత్రిమ ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకుండా పంటలు పండిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రతిరోజు దేశీయ ఆవు పాలను వాడుతూ పలువురికి విక్రయిస్తున్నాడు. జిల్లేడు, సీతాఫల, ఆముదం, తంగేడు, తుమ్మ, వావిలి ఆకులు, పచ్చి మిరుపకాయలు, అల్లం, వెల్లుల్లి, ఇంగువ వంటి పదార్థాలతో ఆవు మూత్రం, పేడ, నీటిని కలిపి ద్రావణం తయారు చేసి పిచికారీ చేస్తు, రసాయనాలకు దూరంగా ఉంటున్నాడు.

కలుషిత ఆహార పదార్థాలతో రోగాలు



ప్రకృతి సహజ సిద్ధమైన వ్యవసాయానికి రైతులు దూరం కావడంతో రసాయనాల వాడకం పెరిగిపోయింది. దీంతో కలుషిత ఆహార పదార్థాలు తినడం ద్వారా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అందుకే పాలేకర్ విధానంలో వ్యవసాయం ప్రారంభించాను. లాభాలు గడిస్తుండటంతో ఏటా సాగు విస్తీర్ణం పెంచుతున్నాను.

– సోమ రాజేశ్వర్‌రెడ్డి, రైతు, చొప్పదండి

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



పనులు పరిశీలిస్తున్న శాంతికుమార్



బోర్‌వెల్‌ను ప్రారంభిస్తున్న రాజేశ్వర్‌రావు

చొప్పదండి: పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో శనివారం రోడ్ల వెంట చెత్త, గడ్డి, పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాలను పరిశీలించారు.మేనేజర్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్ మానస, నాయకులు గంగయ్య, సిబ్బంది అంజయ్య, రవిందర్, శ్రీధర్ రెడ్డి, రాజయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులు పరిశీలన

జమ్మికుంట: పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధి ధర్మారం 1, 2 వార్డుల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులు పరిశీలించారు. తాగునీటి వసతి కోసం బోర్‌మోటార్ ప్రారంభించారు. పందుల పెంపకం కోసం ఎకరం భూమి కేటాయించడంతో పాటు బోరువెల్, ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ బొంగోని వీరన్న, మారపల్లి భిక్షపతి, పాతకాల రమేశ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టుతో | లక్షా ఆరువేల ఎకరాలకు సాగునీరు

- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ మండలస్థాయి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు, జనగామ జిల్లాలోని కొన్ని ప్రాంతాలను కలుపుకొని లక్షా ఆరువేల ఎకరాలకు త్వరలో సాగునీరు అందనుందని అన్నారు. చిగురుమామిడి మండలంలోని సగం, సైదాపూర్ మండలంలోని దాదాపు అన్ని గ్రామాలు, తిమ్మాపూర్ మండలంలోని కొన్ని గ్రామాలకు గోదావరి జలాలు తెప్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. చిగురుమామిడి మండలంలో బలమైన పార్టీగా బీఆర్ఎస్ ప్రజల్లో నిలిచిపోయిందన్నారు. మండలం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వం పారదర్శకతతో అమలుచేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయమని, ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకం కావాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ఎంపీపీ కొత్త వినీత, జెడ్పీటీసీ గీకురు రవీందర్, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు సాంబారి కొంరయ్య, మండల సమన్వయకర్త కర్ర రవీందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మిట్టపెల్లి మల్లేశం, మాజీ ఎంపీటీసీ కత్తుల రమేశ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

హుజూరాబాద్‌రూరల్: గ్రామాలాభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తున్నారని, తెలంగాణ పల్లెలు దేశానికి దిక్సూచిగా మారాయని, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం గ్రామంలో సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. వెంట ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.



చెక్కులు అందిస్తున్న పాడి కౌశిక్‌రెడ్డి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



కాచాపూర్‌లో ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

శంకరపట్నం: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని కాచాపూర్‌లో శనివారం ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. 1200 మంది అమరుల త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందన్నారు. జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో మానకొండూర్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరందుతుందని, నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేశ్, విండోచైర్మన్‌లు సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి, మధుకర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, సూపరింటెండెంట్ శ్రీధర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమాచారం

ఎల్లమ్మ జాతర ఉత్సవ కమిటీ

సైదాపూర్: మండల కేంద్రం సైదాపూర్ ఎల్లమ్మ జాతర ఉత్సవ కమిటీ సభ్యులను శనివారం గౌడ సంఘం అధ్యక్షుడు బొమ్మగాని రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సభ్యులుగా అనగోని రాజు, అనగోని వెంకట్రాజం, గోపగోని నవీన్‌కుమార్, అనగోని తిరుపతి(ఏటీటీ), అనగోని పర్శరాములు, అనగోని శ్రీనివాస్(లడ్డు), అనగోని సచిన్, అనగోని శ్రీనివాస్, పైడిపల్లి నరేష్, అనగోని శ్రీనివాస్, అనిల్, అనగోని తిరుపతి ఎన్నికయ్యారు.

ఎంఎస్పీ కో ఆర్డినేటర్‌గా తునికి వసంత్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

హుజూరాబాద్: మండలంలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన తునికి వసంత్‌ను ఎంఎస్పీ హుజూరాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా నియమించామని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఇంజం వెంకటస్వామి, జిల్లా కో ఆర్డినేటర్ రుద్రారపు రాంచంద్రం తెలిపారు. శనివారం హుజూరాబాద్‌లో ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తునికి వసంత్, జమ్మికుంట మండలం శాయంపేట గ్రామానికి చెందిన అక్కినపల్లి సమ్మయ్య ఎంఎస్పీలో చేరారు. ఈమేరకు వసంత్‌ను నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా, సమ్మయ్యను కో కన్వీనర్‌గా నియమించామని తెలిపారు. అనంతరం కో ఆర్డినేటర్, కో కన్వీనర్ మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రేణుకుంట్ల సాగర్, దేవునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలు ప్రారంభం

- తెలంగాణలో వ్యవసాయం పండుగలా మారింది
- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

చొప్పదండి: రైతులందరూ ఒకే దగ్గర కూర్చుని వ్యవసాయానికి సంబంధించి విధివిధానాలను రూపకల్పన చేసుకునేందుకు రైతువేదికలు ఉపయోగపడుతాయని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలం కేంద్రలోని రైతువేదికతో పాటు, ఆర్నకొండ, వెదురుగట్టు, రుక్మాపూర్, గుమ్లాపూర్ రైతు వేదికలను శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత వ్యవసాయం పండుగలా మారిందని, ఎకరం భూమికి రూ. 40 లక్షల వరకు విలువ పెరిగిందని, రైతును రాజు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఎంపీపీ చిలుక రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, వడ్లూరి గంగరాజు, మాదూరి శ్రీనివాస్, ఆరెళ్ళి చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవనానికి స్థలం కేటాయింపు

గంగాధర: మండలంలోని చర్లపల్లి (ఆర్) గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించడంతో పాటు సంబంధిత పత్రాన్ని వీడీసీ చైర్మన్ పుల్కం గంగన్నకు శనివారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. సొంతస్థలంలో అన్ని సౌకర్యాలతో పంచాయతీ భవనం నిర్మించుకోవాలని సూచించారు.

ఓటరు నమోదుపై అవగాహన

చొప్పదండి: అమండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఆరు మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఇతర అధికారులు, వివిధ రాజకీయ పార్టీలతో నియోజకవర్గ ఎలక్టోరల్ అధికారి శ్రీలత రెడ్డి ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికి ఓటరు నమోదు అవకాశం కల్పించాలని, మార్పులు, చేర్పులు, తొలగింపులు నిర్వహించాలని కోరారు. బూత్ స్థాయి అధికారులు ఓటరు లిస్టులపై దృష్టి సారించాలని సూచించారు.

సైదాపూర్: ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని తహసీల్దార్ బావ్‌సింగ్ కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అఖిల పక్షం నాయకుల సమావేశంలో మాట్లాడారు.18 ఏళ్లు నిండిన యువత ఓటరు లిస్టులో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. బీఎల్‌వోలు సర్వేను పకడ్బందీగా చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

జమ్మికుంట: బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ సీనియర్ నాయకుడు, ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ దేశినికోటి అన్నారు. కొత్తపల్లి 19వ వార్డులో బీఆర్ఎస్ వార్డు కమిటీ, అనుబంధ సంఘాలను ఎన్నుకున్నారు. వార్డు అధ్యక్షుడిగా ఉడుత వెంకటేష్,ఉపాధ్యక్షుడిగా మాటేటి రాజ్‌కుమార్,బీసీ కమిటీ అధ్యక్షుడిగా కందారపు రాజేశ్,ఉపాధ్యక్షుడిగా ఆకుల సురేష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా పొరండ్ల సంధ్య, ఉపాధ్యక్షురాలిగా బూర భవానీ, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడిగా షారొద్దీన్, ఉపాధ్యక్షుడిగా మొయినొద్దీన్,సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఆదెపు దేవరాజ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వంద మంది కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని 2,13,18 వార్డుల కమిటీలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆయా వార్డుల అధ్యక్షులుగా మారపల్లి రామస్వామి, దీటి ధర్మేందర్, కూరపాటి సాయికృష్ణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వీరన్న, భిక్షపతి, అరుణ, శ్రీనివాస్, నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

మండల సభలో ఎంపీపీ రాణి

హుజూరాబాద్‌రూరల్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామలాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ రాణి అన్నారు. శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలన్నారు. పెండింగ్ పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని, వానకాలం సీజన్ ప్రారంభం కాక ముందే ప్రభుత్వం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తోందని, ఆయా గ్రామాల సర్పంచులు తప్పనిసరిగా పారిశుధ్యం కోసం పాటుపడాలన్నారు. కాగా సర్వసభ్య సమావేశాన్ని పది మంది ఎంపీటీసీ సభ్యులు బహిష్కరించారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రాణి



మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీటీసీ సభ్యులు